# పరిసీమన చట్టము, 2002

## (2002లోని 33వ చట్టము)

[3 జూన్, 2002]

లోకసభ స్థానములను రాజ్యములకు కేటాయింపు, రాజ్య శాసనసభలోని సీట్ల మొత్తము సంఖ్యను తిరిగి సర్దుబాటు చేయుటకు శాసనసభ ఉన్న ప్రతి రాజ్యము, ప్రతి సంఘ రాజ్య క్షేత్రమును లోకసభ, రాజ్య మరియు సంఘ రాజ్యక్షేత్రముల శాసన సభల ఎన్నికల నిమిత్తము ప్రాదేశిక నియోజకవర్గములుగా విభజించుటకును మరియు దానికి సంబంధించిన విషయములను నిబంధించుటకైన చట్టము.

భారత గణరాజ్యపు యాభై మూడవ సంవత్సరములో పార్లమెంటు ఈ క్రింది విధముగా శాసనము చేసినది:-

సంగ్రహనామము.

1. ఈ చట్టమును పరిసీమన చట్టము, 2002 అని పేర్కొనవచ్చును.

నిర్వచనములు.

2. ఈ చట్టములో, సందర్భాన్నిబట్టి అర్థం వేరుగా ఉన్ననే తప్ప,--

(ఎ) "అనుచ్ఛేదము" అనగా సంవిధానములోని అనుచ్ఛేదము అని అర్థము;

(బి) "సహసభ్యుడు" అనగా 5వ పరిచ్ఛేదము క్రింద నామనిర్దేశము చేసిన సభ్యుడు అని అర్థము;

(సి) "కమీషను" అనగా 3వ పరిచ్ఛేదం క్రింద ఏర్పాటు చేయబడిన పరిసీమన కమీషను అని అర్థము;

(డి) "ఎన్నికల కమీషను" అనగా 324వ అనుచ్ఛేదములో నిర్దేశింపబడిన ఎన్నికల కమీషను అని అర్థము;

(ఇ) "సభ్యుడు" అనగా కమీషను యొక్క సభ్యుడు అని అర్థము మరియు ఇందులో ఛైర్ పర్సన్ చేరియుండును;

(ఎఫ్) "రాజ్యము" అను పదములో శాసనసభ కలిగియున్న సంఘ రాజ్య క్షేత్రము చేరియుండును; అయితే జమ్మూ కాశ్మీరు రాజ్యము ఇందులో చేరియుండదు;

పరిసీమన కమీషను సంఘటన.

3. ఈ చట్టము ప్రారంభమైన పిమ్మట, సాధ్యమైనంత వెంటనే కేంద్ర ప్రభుత్వము పరిసీమన కమీషను అని పిలువబడు ఒక కమీషనును సంఘటితము చేయవలెను. మరియు అందులో ఈ క్రింది విధముగా ముగ్గురు సభ్యులుండవలెను,--

(ఎ) ఒక సభ్యుడు, అతడు కేంద్ర ప్రభుత్వముచే నియమించబడుచు సర్వోన్నత న్యాయస్థాన న్యాయాధీశుడిగా ఉన్న లేక ఉండియుండిన వ్యక్తి అయివుండి అతడు కమీషనుకు ఛైర్ పర్సన్ గా ఉండవలెను;

(బి) పదవిరీత్యా సభ్యుడు, ఇతడు ప్రధాన ఎన్నికల కమీషనరు లేక ప్రధాన ఎన్నికల కమీషనరుచే నామనిర్దేశము చేయబడు ఎన్నికల కమీషనరు అయి వుండును;

అయితే, ఈ ఖండము క్రింద సభ్యుడిగా ఒక ఎన్నికల కమీషనరు నామనిర్దేశము చేయబడిన పిమ్మట 6వ పరిచ్ఛేదము క్రింద అట్టి సభ్యుని పదవిలో ఏర్పడు ఆకస్మిక ఖాళీని భర్తీచేయుటకు తప్ప, ఈ ఖండము క్రింద తదుపరి నామనిర్దేశము చేయరాదు; మరియు

(సి) పదవి రీత్యా సభ్యుడు, ఇతడు సంబంధిత రాజ్యము యొక్క రాజ్య ఎన్నికల కమీషనరు అయి ఉండును.

"<u>విశదీకరణ</u>:- ఖండము (సి) ప్రయోజనముల కొరకు, సంబంధిత రాజ్యము యొక్క రాజ్య ఎన్నికల కమీషనరు,-

(i) ఒక రాజ్యమునకు సంబంధించిన కమీషను విధుల విషయములో, సంబంధిత రాజ్యము యొక్క రాజ్య ఎన్నికల కమీషనరు అనగా, (మేఘాలయ, మిజోరాం మరియు నాగాలాండ్ రాజ్యములు కాకుండా) 243-కే అనుచ్ఛేదపు ఖండము (1) క్రింద ఆ రాజ్య గవర్నరుచే నియమించబడిన ఆ రాజ్య ఎన్నికల కమీషనరు అని అర్థము; మరియు

(ii) మేఘాలయా రాజ్యము లేక మిజోరం రాజ్యము లేక నాగాలాండ్ రాజ్యములకు సంబంధించిన కమీషను విధుల విషయములో, సందర్భానుసారము అట్టి ప్రయోజనముల నిమిత్తము ఆ రాజ్య గవర్నరుచే నియమించబడినట్టి వ్యక్తి అని అర్థము.".

కమీషను విధులు 1972లోని 76వ చట్టము.

4.(1) 1971వ సంవత్సరములో జరిపిన జనగణనలో నిర్ధారించిన జనాభా లెక్కల ప్రాతిపదికపై పరిసీమన చట్టము, 1972 యొక్క 3వ పరిచ్ఛేదము క్రింద సంఘటితము చేయబడిన పరిసీమన కమీషనుచే, వివిధ రాజ్యాలకు లోకసభ స్థానముల కేటాయింపు మరియు ప్రతి రాజ్య శాసనసభలోని స్థానముల మొత్తము సంఖ్యపై చేసిన సర్దుబాటు, ఈ చట్టపు ప్రయోజనముల నిమిత్తము, కమీషను చేసిన సర్దుబాటుగా భావించవలెను.

(2) ఉప-పరిచ్ఛేదము (1) యొక్క నిబంధనలకు మరియు తత్సమయమున అమలునందున్న ఏదేని ఇతర శాసనమునకులోబడి, కమీషను, 2001వ సంవత్సరములో జరిపిన జనగణనలో నిర్ధారించిన జనాభా లెక్కల ప్రాతిపదికపై లోకసభ మరియు రాజ్య శాసనసభ ఎన్నికల నిమిత్తము ప్రతి రాజ్యమును ప్రాదేశిక నియోజక వర్గములో తిరిగి సర్దుబాటు చేయవలెను:

అయితే, అట్లు సర్దుబాటు చేయబడిన మీదట ఒక రాజ్యమునకు లోకసభలో ఒక సీటు మాత్రమే కేటాయించబడినపుడు ఆ మొత్తము రాజ్యము, ఆ రాజ్యము నుండి లోకసభకు జరుగు ఎన్నికల ప్రయోజనము నిమిత్తము ఒక ప్రాదేశిక నియోజక వర్గముగా ఏర్పడవలెను.

సహసభ్యులు. 5.(1) కమీషను, ప్రతీ రాజ్యమునకు సంబంధించి, తన విధులను నిర్వర్తించుటలో సహాయపడు నిమిత్తము పదిమంది వ్యక్తులను తనతో కలుపుకొనవలెను. వారిలో ఐదుగురు సభ్యులు ఆ రాజ్యమునకు ప్రాతినిధ్యము వహించు లోకసభ సభ్యులై వుండవలెను. మరియు మిగిలిన ఐదుగురు ఆ రాజ్య శాసనసభ సభ్యులై ఉండవలెను:

అయితే, ఏదేని రాజ్యమునకు ప్రాతినిధ్యము వహించు లోకసభ సభ్యుల సంఖ్య ఐదు లేక అంతకన్నా తక్కువైనచో అట్టి సభ్యులందరు ఆ రాజ్యమునకు సహ సభ్యులై ఉందురు. మరియు తదుపరి విషయములో అసోసియేటు సభ్యుల మొత్తము సంఖ్య ఆ రాజ్యమునకు ప్రాతినిధ్యము వహించు లోకసభ మొత్తము సంఖ్య అయిదు కంటే తక్కువైనచో, అట్టి మొత్తము సంఖ్య పదికంటే తక్కువగా ఉండవలెను.

(2) ప్రతి రాజ్యము నుండి అట్లు కలిసి పనిచేయు వ్యక్తులను లోకసభ సభ్యుల విషయములో ఆ సభ యొక్క స్పీకరు మరియు శాసనసభ సభ్యుల విషయములో ఆ సభ యొక్క స్పీకరు, లోకసభ లేక సందర్భానుసారము శాసనసభ యొక్క సంరచనను దృష్టి యందుంచుకొని నామనిర్దేశము చేయవలెను.

(3) ఉప-పరిచ్ఛేదము (2) క్రింద చేయబడు మొదటి నామనిర్దేశములను,--

(ఎ) ఈ చట్టము ప్రారంభము నుండి ఒక నెలలోపు వివిధ శాసనసభల స్పీకరులచే మరియు రెండు నెలలలోపు లోకసభ స్పీకరుచే చేయవలెను; మరియు

(బి) ప్రధాన ఎన్నికల కమీషనరుకు తెలియపరచవలెను మరియు శాసనసభ స్పీకరుచే మరియు లోకసభ స్పీకరుచే నామనిర్దేశము చేయబడినచో వారికి కూడా తెలియపరచవలెను.

(4) సహ సభ్యులు ఓటు వేయుటకు మరియు కమీషను యొక్క ఏదేని నిర్ణయమునకు సంతకము చేయుటకు హక్కు కలిగియుండరు.

(5) కమీషనుకు ఈ క్రింది వారిని పిలిపించుటకు అధికారము కలదు--

(ఎ) రిజిస్ట్రారు జనరలు మరియు భారత జనాభా లెక్కల కమీషనరు లేదా అతని నామనిర్దేశితుడు; లేదా

(బి) భారత సర్వేయరు జనరలు లేదా అతని నామనిర్దేశితుడు; లేదా

(సి) కేంద్ర ప్రభుత్వము లేదా రాజ్య ప్రభుత్వము యొక్క ఎవరేని ఇతర అధికారి; లేదా

(డి) భౌగోళిక సమాచార వ్యవస్థలో ఎవరేని నిపుణుడు; లేదా

(ఇ) ఎవరేని ఇతర వ్యక్తి,

ఉప-పరిచ్ఛేదము (1)లో నిర్దేశింపబడిన వ్యక్తుల ద్వారా దానికి కల్పించబడిన సహాయము నకు అదనముగా సహాయమును కల్పించుట కొరకు కమీషనుచే అవసరమని భావింపబడు పరిజ్ఞానమును మరియు నిపుణతను కలిగియున్న వారు మరియు ఆ విధముగా పిలువబడిన అధికారులు మరియు వ్యక్తులు కమీషనుకు సహకరించుట కొరకు విధికి బద్ధులైయుండ వలెను.

(6) ఎన్నికల కమీషను యొక్క కార్యదర్శి కమీషన్ యొక్క కార్యదర్శికి పదవి రీత్యా సభ్యుడుగా ఉండవలెను. మరియు కమీషన్ యొక్క ఛైర్ పర్సన్ పర్యవేక్షణ క్రింద ఎన్నికల కమీషన్ యొక్క ఉద్యోగుల సహాయంతో అతని కృత్యములను నిర్వర్తించవలెను.

ఆకస్మిక ఖాళీలు.

6. ఛైర్ పర్సన్ లేదా సభ్యుడు లేదా సహ సభ్యుని మరణము లేదా రాజీనామా వలన పదవులకు ఖాళీలు ఏర్పడినప్పుడు కేంద్ర ప్రభుత్వము లేదా సంబంధిత స్పీకర్ ద్వారా మరియు 3వ పరిచ్ఛేదము లేదా సందర్భానుసారముగా 5వ పరిచ్ఛేదము యొక్క నిబంధనల ప్రకారం వీలైనంత త్వరగా భర్తీచేయబడవలెను.

కమీషను అధికారములు మరియు ప్రక్రియ. 1908లో 5వది.

7.(1) కమీషను తన కృత్యములను నిర్వర్తించుటలో తన స్వంత ప్రక్రియను నిర్ధారించుటకు, ఈ క్రింది విషయములలో ఒక దావాను విచారించుటకు సివిలు ప్రక్రియా స్మృతి, 1908 క్రింద ఒక సివిలు న్యాయస్థానమునకు ఉన్న అన్ని అధికారములను కలిగి యుండును, అవేవనగా:-

(ఎ) సాక్షులను సమనుచేసి తప్పనిసరిగా హాజరు అగునట్లు చేయుటకు;

(బి) ఏదేని దస్తావేజును దాఖలుపరచమని కోరుటకు; మరియు

(సి) ఏదేని పబ్లికు రికార్డును ఏదేని న్యాయస్థానము లేక కార్యాలయము నుండి అభ్యర్థించుటకు;

(2) కమీషను యొక్క పర్యాలోచన క్రింద ఉన్నట్టి అంశములు లేక విషయములకు సంబంధించి లేక ఉపయోగమని కమీషను అభిప్రాయపడిన యెడల వాటికి సంబంధించి ఏదేని సమాచారమును అందించుట కొరకు ఎవరేని వ్యక్తిని కోరుటకు కమీషను అధికారము కలిగియుండును.

(3) ఉప-పరిచ్ఛేదము (2) మరియు ఉప-పరిచ్ఛేదము (1)లోని ఖండములు (ఎ) నుండి (సి)ల ద్వారా ఒసగబడిన ఏవేని అధికారములను వినియోగించుటలో దాని ఎవరేని సభ్యులకు కమీషను ప్రాధికారమీయవచ్చును మరియు ఈ విషయంలో కమీషనుచే ప్రాధికారమీయబడిన సభ్యుని ద్వారా చేయబడిన ఏదేని ఉత్తరువు లేదా ఆ అధికారములను వినియోగించుటకై చేయబడిన చర్య సందర్భానుసారముగా కమీషను ఉత్తరువు లేదా చర్యగా భావించబడవలెను.

(4) సభ్యుల మధ్య అభిప్రాయభేదాలు ఉన్నట్లయితే మెజారిటీ సభ్యుల అభిప్రాయము పరిగణనలోనికి తీసుకొనబడును. మరియు కమీషను చర్యలు మరియు ఉత్తర్వులు మెజారిటీ సభ్యుల ఉద్దేశాల ప్రకారం అభివ్యక్తము చేయబడును.

(5) కమీషను మరియు ఏదేని సహ సభ్యుల గ్రూపు కూడా సభ్యుని యొక్క తాత్కాలిక గైరుహాజరు లేదా సహ సభ్యుని లేదా ప్రస్తుతం కమీషనులో ఖాళీగా ఉన్న లేదా ఏదేని ఇతర గ్రూపులోని సహ సభ్యులతో నిమిత్తం లేకుండా మరియు కమీషను లేదా సహ సభ్యుల గ్రూపు తీసుకొన్న చర్య లేదా ప్రొసీడింగు అట్టి తాత్కాలిక గైరుహాజరు లేదా అట్టి ఖాళీ ఏర్పడిందన్న కారణంతో చెల్లనిదిగా భావించరాదు లేదా ప్రశ్నింపబడరాదు.

1974లోని 2వ చట్టము

(6) క్రిమినలు ప్రక్రియా స్మృతి, 1973లోని 345 మరియు 346 పరిచ్ఛేదముల ప్రయోజనముల నిమిత్తము కమీషన్‌ను ఒక సివిల్ న్యాయస్థానముగా భావింపబడవలెను.

విశదీకరణ:- సాక్షులను హాజరుపరచు ప్రయోజనముల నిమిత్తము కమీషన్ యొక్క స్థానిక అధికారితా పరిధి భారతదేశ రాజ్య క్షేత్ర సరిహద్దులై వుండును.

స్థానముల పంఖ్యను తిరిగి సర్దుబాటు చేయుట. 1963లోని 20వ చట్టము.

8. కమీషను, అనుచ్ఛేదములు 81, 170, 330 మరియు 332 నిబంధనలను దృష్టియందుంచుకొని మరియు ఢిల్లీ జాతీయ రాజధాని రాజ్యక్షేత్రము మినహా కేంద్రపాలిత ప్రాంతములు, సంఘ రాజ్యక్షేత్రముల చట్టము, 1963 లోని 3 మరియు 39వ పరిచ్ఛేదముల విషయములో మరియు ఢిల్లీ జాతీయ రాజధాని ప్రాంతము విషయములో అనుచ్ఛేదము 239-ఏఏ యొక్క ఖండము (2)లోని ఉప-ఖండము (బి) క్రింద ఉత్తరువు ద్వారా,--

(ఎ) 1971వ సంవత్సరములో నిర్వహించిన జనగణన వివరాల ఆధారంగా నిర్ధారించబడిన జనగణన అంకెలు మరియు 4వ పరిచ్ఛేదములోని నిబంధనలకు లోబడి ప్రతి రాజ్యమునకు కేటాయించవలసిన పార్లమెంటు యొక్క లోకసభ స్థానాల సంఖ్య మరియు 2001వ సంవత్సరములో నిర్వహించిన జనగణన ఆధారంగా నిర్ధారించబడిన జనగణన అంకెల ప్రకారం రాజ్యంలోని అనుసూచిత కులాలు మరియు అనుసూచిత జనజాతులకు ప్రత్యేకించవలసిన ఏవేని స్థానాల సంఖ్యను; మరియు

(బి) 1971వ సంవత్సరములో నిర్వహించిన జనాభా లెక్కల సేకరణ జనగణన వివరాల ఆధారంగా నిర్ధారించబడిన గణాంకాలు మరియు 4వ పరిచ్ఛేదములోని నిబంధనలకు లోబడి, ప్రతి రాజ్యములోని శాసనసభకు కేటాయించవలసిన మొత్తము స్థానాల సంఖ్య మరియు 2001వ సంవత్సరంలో నిర్వహించిన జనగణన ఆధారంగా నిర్ధారించబడిన జనగణన అంకెల ప్రకారం రాజ్యములోని అనుసూచిత కులములు మరియు అనుసూచిత జనజాతుల వారికి కేటాయించవలసిన స్థానాల సంఖ్యను నిర్ణయించవలెను:

అయితే, ఖండము (బి) క్రింద ఏదేని రాజ్య శాసనసభకు అప్పగించబడిన మొత్తము స్థానాల సంఖ్య, ఖండము (ఎ) క్రింద రాజ్యమునకు కేటాయించబడిన పార్లమెంటు లోకసభ స్థానాల యొక్క పూర్ణాంక గుణిజాలుగా ఉండవలెను.

నియోజక వర్గాల పరిసీమన.

9.(1) కమీషను ఇందులో నిబంధించిన రీతిలో ప్రతి రాజ్యమునకు కేటాయించ బడిన లోకసభలోని స్థానాలను మరియు 1971 జనగణన ఆధారంగా ఏకసభ్య ప్రాదేశిక నియోజక వర్గాలుగా తిరిగి సర్దుబాటు చేసినట్టి ప్రతి రాజ్యములోని శాసనసభకు అప్పగించ బడిన స్థానాలను పంపిణీ చేయవలెను మరియు సంవిధానము యొక్క నిబంధనలను 8వ పరిచ్ఛేదములో నిర్దిష్టపరచిన చట్ట నిబంధనలను మరియు ఈ క్రింది నిబంధనలను దృష్టియందుంచుకొని 2001లో నిర్వహించిన జనగణనలో నిర్ధారించినట్టి జనాభా లెక్కల ప్రాతిపదికపై అట్టి ప్రాంతాలకు పరిసీమన చేయవలెను.

(ఎ) ఆచరణలో సాధ్యమైనంత వరకు అన్ని నియోజకవర్గములు భౌగోళికంగా సాంద్రమైన ప్రాంతాలుగా ఉండవలెను, పరిసీమన చేయునప్పుడు భౌతిక లక్షణాలు, పరిపాలనా యూనిట్ల యొక్క ప్రస్తుత సరిహద్దులు కమ్యూనికేషన్ సదుపాయములు మరియు ప్రజా సౌకర్యము పట్ల దృష్టిసారించవలెను;

(బి) ప్రతి శాసనసభా నియోజక వర్గము పూర్తిగా ఒక పార్లమెంటరీ నియోజక వర్గములోనిదై ఉండునట్లుగా పరిసీమన చేయవలెను;

(సి) అనుసూచిత కులాలకు ప్రత్యేకించబడిన స్థానాలను కలిగియున్న నియోజక వర్గములను రాజ్యంలోని వివిధ భాగముల మధ్య పంపిణీ చేయవలెను, మరియు అవి ఆచరణరీత్యా సాధ్యమైనంత వరకు మొత్తము జనాభాలో వారి జనాభా దామాషా తులనాత్మకముగా ఎక్కడ ఎక్కువగా ఉండునో ఆ ప్రాంతములలో నెలకొనివుండవలెను; మరియు

(డి) అనుసూచిత జనజాతులకు ప్రత్యేకించబడిన స్థానాలను కలిగియున్న నియోజక వర్గములు సాధ్యమైనంత వరకు మొత్తము జనాభాలో వారి దామాషా ఎక్కడ అత్యధికముగా ఉండునో ఆ ప్రాంతాలలో నెలకొనివుండ వలెను.

(2) కమీషను,--

(ఎ) నియోజకవర్గముల పరిసీమనకు సంబంధించిన తన ప్రతిపాదనలను వాటిపై ఎవరేని సహ సభ్యుని యొక్క సమ్మతిలేని ప్రతిపాదనలు ఉండి, వాటిని ఆయన ప్రచురింపదలచినచో ప్రచురణను వాటితోసహా రాజపత్ర ములో మరియు సంబంధిత అన్ని రాజ్యముల అధికారిక రాజపత్రముల మరియు తాను యుక్తమని భావించునట్టి ఇతర రీతులలో ప్రచురించవలెను;

(బి) ఆ ప్రతిపాదనలపై తనచే ఏ తేదీన లేదా ఏ తేదీ తరువాత తదుపరి పర్యాలోచించబడునో ఆ తేదీని నిర్దిష్టపరచవలెను;

(సి) తనకు అందినట్టి అన్ని ఆక్షేపణలను మరియు సూచనలను పర్యాలోచించ వలెను మరియు అట్టి పర్యాలోచన కొరకు ప్రతి రాజ్యములో తాము సబబని భావించినట్టి స్థలము లేక స్థలములలో ఒకటి లేక అంతకంటె ఎక్కువ సార్వజనిక సమావేశములు జరుపవలెను; మరియు

(డి) ఆ తరువాత ఒకటి లేక అంతకంటే ఎక్కువ ఉత్తరువుల ద్వారా ప్రతి రాజ్యము యొక్క--

(i) పార్లమెంటరీ నియోజకవర్గాల పరిసీమలను; మరియు

(ii) శాసనసభ నియోజకవర్గాల పరిసీమలను

నిర్ణయించవలెను.

ఉత్తరువుల ప్రచురణ మరియు వాటి అమలు తేదీ.

10.(1) కమీషను, 8వ లేదా 9వ పరిచ్ఛేదము క్రింద చేయబడిన తన ప్రతి ఉత్తర్వును భారత రాజపత్రములో మరియు సంబంధిత రాజ్యముల అధికార రాజపత్రము లలో ప్రచురింపజేయవలెను. మరియు అదే సమయములో అట్టి ఉత్తరువులను రెండు అందరికీ తెలిసే స్థానిక వార్తాపత్రికలలోనైనను ప్రచురింపబడునట్లు చూడవలెను మరియు రేడియో, టెలివిజన్ ద్వారా మరియు ప్రజలకు అందుబాటులోనున్న ఇతర వీలైన మాధ్యమముల (మీడియా) ద్వారాను ప్రచారము చేయవలెను మరియు సంబంధిత రాజ్యముల అధికారిక రాజపత్రములలో అట్లు ప్రచురించబడిన మీదట, ప్రతి జిల్లా ఎన్నిక అధికారి, ప్రజలకు వాటిని గురించి తన అధికారితా ప్రాంతమునకు సంబంధించి తెలియజేయుట కొరకు అట్టి ఉత్తరువులు ప్రచురించబడిన రాజపత్రపు ప్రతిని, తన కార్యాలయములో అందరికి బాగుగా కనిపించుచోట అతికింప జేయవలెను.

(2) భారత రాజపత్రములో ప్రచురింపబడిన మీదట అట్టి ప్రతి ఉత్తరువు శాసనము వలె అమలు కలిగివుండును మరియు దానిని ఏ న్యాయస్థానములో గాని సవాలు చేయరాదు.

(3) అట్లు ప్రచురించబడిన తరువాత వీలైనంత త్వరలో అట్టి ప్రతి ఉత్తరువును లోకసభ మరియు సంబంధిత రాజ్యముల శాసనసభల ముందుంచవలెను.

(4) ఉప-పరిచ్ఛేదము (5)లోని నిబంధనలకు లోబడి అట్టి ఉత్తరువులో నిబంధించిన ఒక రాజ్యములోని లోకసభలోని లేదా శాసనసభలోని వివిధ ప్రాదేశిక నియోజక వర్గముల యొక్క ప్రాతినిధ్యపు తిరిగి సర్దుబాటు మరియు అట్టి నియోజక వర్గాల పరిసీమన, ఆ ఉత్తరువు భారత రాజపత్రములో ప్రచురించబడిన తేదీ తరువాత జరుపబడు లోకసభ లేదా సందర్భానుసారము శాసనసభ యొక్క ప్రతి ఎన్నికకు

J-8-3

సంబంధించి వర్తించవలెను, మరియు దానిని తత్సమయమున ఈ చట్ట నిబంధనలకు అసంగతముగా ఉండు అట్టి ప్రాతినిధ్యము మరియు పరిసీమనకు సంబంధించినంత వరకు ఏదేని ఇతర శాసనములో లేదా అట్టి శాసనము క్రింద జారీచేయబడిన ఏదేని ఉత్తరువు లేదా అధిసూచనలో పేర్కొనబడిన అట్టి ప్రాతినిధ్యము లేదా పరిసీమనకు సంబంధించిన నిబంధనలు రద్దుపరస్తూ వర్తింపజేయ వలెను:

"అయితే, ఈ ఉప-పరిచ్ఛేదములోనున్నదేదియు జార్ఖండ్ రాజ్యమునకు సంబంధించి ప్రచురించిన పరిసీమన ఉత్తర్వులకు వర్తించదు.";

(5) ఈ పరిచ్ఛేదములోనున్నదేదియు, ఒక రాజ్యమునకు లోకసభలోని లేదా శాసనసభలోని ప్రాతినిధ్యముపైన, ఆ రాజ్యము యొక్క పార్లమెంటరీ నియోజకవర్గాల లేదా సందర్భానుసారము శాసనసభ నియోజకవర్గాల పరిసీమనకు సంబంధించి అంతిమ ఉత్తరువు లేదా కమీషన్ ఉత్తరువులు భారత రాజపత్రములో ప్రచురించబడిన తేదీన అమలులో ఉండునట్టి లోకసభ లేదా సందర్భానుసారము శాసనసభ విఘటన జరుగునంత వరకు ప్రభావము కలిగివుండదు, మరియు అట్టి లోకసభలో లేదా ఏదేని అట్టి శాసనసభలో ఏర్పడిన ఏదేని ఖాళీని భర్తీచేయుటకు ఏదైనా ఉప-ఎన్నికను సదరు నిబంధనలు రద్దు చేయబడకుంటే ఎట్లో అట్లు ఉప-పరిచ్ఛేదము (4) ద్వారా రద్దు చేయబడిన శాసనిక నిబంధనలు లేదా ఉత్తరువుల ఆధారంగా నిర్వహించవలెను.

(6) కమీషను 3వ పరిచ్ఛేదము క్రింద 2008, జూలై 31వ తేదీకి మించని కాలావధి లోపల ఉప-పరిచ్ఛేదము (1)లో పేర్కొనిన దాని యొక్క ప్రతి ఉత్తరువును ఆ ఉప-పరిచ్ఛేదములో నిబంధించబడిన రీతిలో పూర్తిచేసి ప్రచురించుటకు కృషి చేయవలెను.

కొన్ని కేసులలో పరిసీమనను వాయిదా వేయుట.

10ఏ.(1) "4, 8 మరియు 9వ పరిచ్ఛేదములలో ఏమున్నప్పటికిని, భారత దేశ సమైక్యతకు మరియు అఖండతకు భంగము వాటిల్లిన పరిస్థితులు కలగినవని లేదా శాంతికి మరియు పౌర భద్రతపై తీవ్ర ప్రభావము చూపుతున్నదని రాష్ట్రపతి సంతృప్తి చెందినచో, అతడు ఉత్తర్వు ద్వారా ఒక రాజ్యములో పరిసీమనను వాయిదా వేయవచ్చును.

(2) ఈ ఉప-పరిచ్ఛేదము క్రింద చేయబడిన ప్రతి ఉత్తర్వును పార్లమెంటు యొక్క ప్రతిసదనము సమక్షమున ఉంచవలెను.

జార్ఖండ్ రాజ్యమునకు సంబంధించిన విషయములో పరిసీమన కమీషను యొక్క ఉత్తర్వు ఏ శాసనమాన్యత కలిగియుండదు.

10బీ. 10వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (2)లో ఏమున్నప్పటికిని, జార్ఖండ్ రాజ్యము విషయములో ఉత్తర్వు ఓ.ఎన్.63(ఈ), తేదీ 30 ఏప్రిల్, 2007 మరియు ఓ.ఎన్. 110 (ఈ), తేదీ 17 ఆగష్టు, 2007 ద్వారా సదరు పరిచ్ఛేదము క్రింద ప్రచురించబడిన సీట్ల సంఖ్యను తిరిగి సర్దుబాటు చేయుటకు మరియు నియోజక వర్గాలను పరిసీమన చేయుటకు సంబంధించిన అంతిమ ఉత్తర్వులు శాసనమాన్యతను కలగియుండవు మరియు సదరు

ఉత్తర్వుల యొక్క ప్రచురణకు ముందు ఉన్నట్టి నియోజక వర్గాల పరిసీమన, పరిసీమన (సవరణ) చట్టము, 2008 ప్రారంభము తర్వాత జరిగిన లోకసభ యొక్క ప్రతి ఎన్నికల లేదా సందర్భానుసారంగా రాష్ట్ర శాసన సభ యొక్క ఎన్నికలకు సంబంధించి 2026వ సంవత్సరము వరకు అమలులో వుండును.".

పరిసీమన ఉత్తరువులను ఎప్పటికప్పుడు తాజాగానుంచుటకు గల అధికారము.

11.(1) ఎన్నికల కమీషన్ ఆయా సమయములందు, భారత రాజపత్రములో మరియు సంబంధిత రాజ్యము యొక్క అధికారిక రాజపత్రములో అధిసూచన ద్వారా-

(ఎ) 9వ పరిచ్ఛేదము క్రింద కమీషన్ తనచే చేయబడిన ఏవేని ఉత్తరువులలోని ఏదేని ముద్రితమైన పొరపాటును లేదా ఏమరుపాటు వలన లేదా లుప్తము వలన అందులో జరిగిన ఏదేని తప్పును సరిచేయవచ్చును; మరియు

(బి) ఏదేని ఉత్తరువులో పేర్కొనబడిన ఏదేని జిల్లా లేదా ఏదేని ప్రాదేశిక విభజన యొక్క హద్దుల లేదా పేర్లను మార్చుచూ ఎప్పటికప్పుడు తాజాగా నుంచుటకు అవసరము లేదా యుక్తమని తాను భావించినట్టి సవరణలు చేయ వచ్చును. అయినప్పటికి ఏదేని నియోజకవర్గపు హద్దులు లేదా ప్రాంతములు లేదా విస్తీర్ణమును ఏదైనా అట్టి అధిసూచన ద్వారా మార్చరాదు.

(2) ఈ పరిచ్ఛేదము క్రింది ప్రతి అధిసూచనను దానిని జారీచేసిన తరువాత వీలైనంత త్వరగా లోకసభ మరియు సంబంధిత రాజ్య శాసన సభ సదనముల ముందుంచ వలెను.

12. రద్దు - పరిసీమన చట్టము, 1972 ఇందుమూలముగా రద్దు చేయడమైనది.

వి.కె. భాసిన్,

కార్యదర్శి, భారత ప్రభుత్వము.